Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] AMARAVATI, TUESDAY, 5th FEBRUARY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th February, 2019.

## L. A. BILL No. 3 of 2019

**A Bill to regularize the occupations of occupants 'by way of houses and house sites in the villages of Adavivaram, Venkatapuram of Visakhapatnam (Rural) Mandal and Vepagunta, Purushottapuram and Cheemalapalli of Pendurthi Mandal called as "PanchaGramalu" in Visakhapatnam District of Andhra Pradesh State duly compensating the Deity of Sri SimhachalamVaraha Lakshmi Narasimha Swamy Devasthanam.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:

### CHAPTER-I

### Preliminary

1. (1) This Act may be called The Andhra Pradesh Sri Simhachalam Varaha Lakshmi Narasimha Swamy Devasthanam Panchagramalu (Regularization of occupations of Houses and Houses sites) Act, 2019. Short title, extent and commencement

(2) It extends to the five (5) Villages viz., Adavivaram, Venkatapuram of Visakhapatnam (Rural) and Vepagunta, Purushothapuram and Cheemalapalli of Pendurthi Mandals of Visakhapatnam District of Andhra Pradesh State.

(3) It shall come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette appoint.

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires: -

a) Appellate Authority - means the Commissioner Of Endowments, Andhra Pradesh.

b) Deity--means Sri Varaha Lakshmi Narasimha Swamy, Simhachalam

c) 'Notification' - means notification published in the Andhra Pradesh Gazette and the word notified shall be construed, accordingly.

d) 'PanchaGramalu' - means five villages viz., Adavavivaram and Venkatapuram of Visakhapatnam (Rural) Mandal, Vepagunta, Purushothapuram and Cheemalapalli of Pendurthi Mandal in Visakhapatnam District.

e) 'Pre-determined Occupant' - means a person whose name or his ancestor's name is recorded upto the year 2008 as occupant/enjoyer/encroacher of house or house site in any official records like Registered Sale Deed, Proceedings & Reports of Cabinet Sub Committee, Government Orders, Records of Endowment Department/Sri Varaha Lakshmi Narasimha Swamy Devasthanam or any other such record of statutory/official nature.

f) 'Prescribed' — means prescribed by rules made under this Act.

g) 'Regularization of Occupation by way of House or House Sites' -means Transfer of Right on the land occupied by the occupant by way of house or house site for which the title held with said Deity, on payment of market value as per Section 5.

## CHAPTER - II

## REGULARIZATION OF PRE- DETERMINED OCCUPANCY

Regularisation of occupations of Pre-determined occupants.

**3.** (1) Any person who is a pre-determined occupant in any of the "Panchagramalu" shall be issued a certificate of occupation by the authority concerned as may be prescribed.

(2) A person who is issued a certificate of occupation shall be entitled for regularisation of his occupation.

(3) Every such person shall make an application for regularisation of his occupation to the authority as may be prescribed.

## CHAPTER-III

## PROCEDURE FOR APPLICATION FOR REGULARIZATION OF OCCUPATION AND FIXATION OF AMOUNT

4. The Procedure for filing application together with documents, verification, consideration & disposal of applications and payment of amount shall be such as may be prescribed. Procedure for filing Application:

5. (1) Government shall notify the rates to be collected from the occupants towards regularisation of occupation taking into consideration, the recommendations of the committee consisting of the District Collector, Chairman, Joint Collector, Member and Executive Officer of Sri Simhachalam Varaha Lakshmi Narasimha Swamy Devasthanam, Member Convener constituted for the purpose. Fixation of rate of Regularization.

(2) The Devasthanam shall be compensated by way of transfer of an equivalent extent of land by the Government.

## CHAPTER -IV

## FILING OF APPEALS & REVISION PETITIONS

6. (1) Every applicant who is aggrieved with the decision taken by the Committee on his claim of occupation may prefer an appeal within 60 days from the date of decision of the Committee before the appellate authority. However, the Appellate authority can condone the delay, if the authority is satisfied with the reasons furnished by the appellant for filing the appeal. Appeals

(2) The Appellate authority shall dispose of the same after giving reasonable opportunity to the appellant to prove his claim and shall dispose of the same on merits within a period of 90 days from the date of Appeal.

## CHAPTER - V

## MISCELLANEOUS

7. Unless otherwise expressly provided in this Act, the provisions of this Act and of any orders and rules made there under shall have effect, notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force or any instrument having effect by virtue of such law. Act to ove rride the other Laws.

8. No suit, prosecution or proceedings shall lie in any court against any authority, committee or officer or person for any act done or purporting to be done under or in pursuance of the Act or the rules or orders issued there under. Bar of Legal Proceedings.

9. No suit, prosecution or other legal proceedings shall lie against the State Government or any person for anything which is in good faith done or intended to be done in pursuance of this Act or any rule of order made there under. Protection of Action taken in good faith.

Punishment for Furnishing of false infromation. Central Act No. 45 of 1860.

**10.** Any person who furnishes false information or information which has reason to believe not to be true, will be prosecuted as per the provisions of Section 177 of the Indian Penal Code, 1860.

Power to remove difficulties

**11.** If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may make such orders not in consistent with the said provisions as appeared to them to be necessary or expedient for the purpose of removing the difficulty.

Power to make rules

**12.** (1) The Government may, by notification in the Andhra Pradesh Gazette make rules to carry out the purpose of this Act.

(2) Every Rule made under this Section shall immediately after it is made,be laid before each house of the State Legislature if it is in session, if it is not in session, in the session immediately following for a total period of 14 days which may be comprised in two session or in two successive sessions, and it before expiration of the session and which it is so laid or the sessions immediately following both Houses agree in making any modification in the Rule or in the annulment of the Rule, the Rule shall not have effect only in such modified form or shall stand annulled as the case may be, so however, that any such modification or annulment or without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS & REASONS

The villages of (i) Adivivaram and (ii )Venkatapuram within the limits of Visakhapatnam (Rural)/ Chinagadhili Mandal, (iii) Vepagunta, (iv) Purushothapuram, and (v) Cheemalapalli within the limits of Pendurthi Mandal, Visakhapatnam District are considered as "PanchaGramalu". The 5 villages are originally 'Whole Inam' Villages. These are donated by MahaRajas of Vijayanagaram estate to "Sri Varaha Lakshmi Narasimha Swami Devasthanam" and endowed the temple with a landed property of Ac. 11,282.26 cts. Subsequent to formation of Inam Abolition Act, 1956 steps were taken to convert the above mentioned 5 Whole Inam Villages into Ryotwari Villages as per provisions of the Act.

During the pendency of settlement enquiries and Inam enquiries of Simhachalam Devasthanam lands which were pending for more than five decades, several people who are in unauthorized occupation and enjoyment of lands and those whose possession is protected under the provisions of Section 8 of Inam Abolition Act have converted some of the agricultural lands into non-agricultural use and sold away land to the third parties by making layouts etc. Several people constructed pucca houses in those Devasthanam lands. Further, there is no restriction imposed on third parties registration in the Devasthanam lands till such time Section 22(A) was introduced by amending the Registration Act 4/1999, Further the respondent Devasthanam could not stop those structural encroachments at that time, till Inam Settlement is completed and temple rights were confirmed.

After coming into force of the agrarian reforms, namely Andhra Pradesh (Andhra Area) Inams Abolition and Conversion into Ryotwari Act, 1956, Ryotwari pattas was granted to the said Devasthanam to an extent of Ac.9069.22 cents and this land is the absolute property of the land of the Devasthanam. Prior to issue of RytworiPattas there were encroachments to an extent of Acs.420.00cts. The encroachments of Simhachalam lands has been going on for a long time extending to several decades.

With a view of to curb further encroachments and also to protect temple lands besides generating legitmate revenue to the temple, Government suggested the Endowment Department to come up a new scheme for regularization.

As there is a need to process considering plight of thousands of dwellers more that thousands of 5 villages it is proposed to introduce a new BILL in the legislature.

It is therefore inevitable for the Government to bring out an Act to resolve this long pending issue to regularise the construction of houses in the above five villages. The intention of bringing this Act will be to redress the public grievances without compromising the Endowment property of SimhachalamVaraha Lakshmi NarasimhamDevasthanam and to strike a balance in accordance with various Acts and Hon'ble Court Directions.

The Bill seeks to give effect to the above decisions.

**K. E. KRISHNA MURTHY,**
Deputy Chief Minister
Revenue, Stamps, Registration & Endowments.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (3), 3, 4, 5 11 and 12 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**K. E. KRISHNA MURTHY,**
Deputy Chief Minister
Revenue, Stamps, Registration & Endowments.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Sri Simhachalam Varahalakshmi Narasimha Swamy Devastanam Panchagramalu (Regularization of occupation of Houses and House sites) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. E. KRISHNA MURTHY,**
Deputy Chief Minister
Revenue, Stamps, Registration & Endowments.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2019లోని 3వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క విశాఖపట్టణము జిల్లాలోని "పంచగ్రామాలు" అని పిలువబడే అడవివరం, విశాఖపట్టణం (గ్రామీణ) మండలంలోని వెంకటాపురం మరియు పురుషోత్తపురం యొక్క వేపగుంట మరియు పెందుర్తి మండలంలోని చీమలపల్లి గ్రామాలలోని ఇండ్లు మరియు ఇంటి స్థలముల రూపంలో, ఆక్రమణదారులస్వాధీనములనుశ్రీసింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము యొక్క దేవునికి తగురీతిగా నష్టపరిహారం చెల్లిస్తూ, క్రమబద్ధం చేసేందుకొరకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

**అధ్యాయము - 1**

**ప్రారంభిక**

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ శ్రీ సింహాచలం వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము పంచగ్రామాలు (ఇండ్లు మరియు ఇంటి స్థలముల స్వాధీనమును క్రమబద్ధముచేయు) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క విశాఖపట్టణము (గ్రామీణ) యొక్క వెంకటాపురం మండలంలోని అడవివరం మరియు పురుషోత్తపురం యొక్క వేపగుంట మరియు విశాఖపట్టణం జిల్లా పెందుర్తి మండలంలోని చీమలపల్లి మొదలైన ఐదు (5) గ్రామములకు విస్తరించవలెను.

(3) ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరబడిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "అపిలేటు ప్రాధికారి" అనగా ఆంధ్రప్రదేశ్ దేవస్థానముల కమీషనరు అని అర్థము;

(బి) "దైవము" అనగా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి, సింహాచలం అని అర్థము;

(సి) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచించబడిన" అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను.

(డి) "పంచగ్రామాలు" అనగా ఐదు గ్రామములు అనగా అడవివరం మరియు విశాఖపట్టణం (గ్రామీణ) మండలంలోని వెంకటాపురం, పురుషోత్తపురంలోని వేపగుంట, మరియు విశాఖపట్టణం జిల్లాలోని పెందుర్తి మండలంలోని చీమలపల్లి గ్రామములు అని అర్థము;

(ఇ) "ముందు-నిర్ణయించబడిన ఆక్రమణదారు" అనగా రిజిస్టరైన విక్రయ దస్తావేజు, మంత్రిమండలి సబ్-కమిటీ యొక్క ప్రొసీడింగులు మరియు నివేదికలు, ప్రభుత్వ ఉత్తరువులు దేవదాయ శాఖ/ శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము లేదా శాసనబద్ధమైన/అధికారిక స్వభావము గల ఏదేని అట్టి ఇతర రికార్డు వంటి ఏదేని అధికారిక రికార్డులలో ఇల్లు లేదా ఇంటి స్థలము యొక్క స్వాధీనదారు/అనుభవించు వ్యక్తి/ ఆక్రమణదారుగా 2008వ సంవత్సరము వరకు ఒక వ్యక్తి లేదా అతని యొక్క వారసుని పేరు రికార్డు చేయబడిన వ్యక్తి అని అర్థము;

(ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమములచే విహితపరచబడిన అని అర్థము;

(జి) "ఇండ్లు లేదా ఇంటి స్థలముల స్వాధీనమును క్రమబద్ధముచేయుట" అనగా 4వ పరిచ్ఛేదమును అనుసరించి, మార్కెటు విలువ చెల్లింపుపై సదరు దైవము పేరున హక్కు కలిగిన ఇల్లు లేదా ఇంటి స్థలము ఉన్న భూమిపై హక్కు బదిలీ అని అర్థము.

## అధ్యాయము - 2

## ముందుగా నిర్ధారించబడిన స్వాధీనమును క్రమబద్దము చేయుట

ముందుగా నిర్ధారించబడిన ఆక్రమణదారుల స్వాధీనమును క్రమబద్ధము చేయుట.

3. (1) "పంచగ్రామాలు"లలోని ఏదేని ఒక దానిలో ముందుగా నిర్ధారించబడిన ఆక్రమణదారు అయిన ఎవరేని వ్యక్తి, విహితపరచబడునట్టి రీతిలో సంబంధిత ప్రాధికారిచే స్వాధీన ధ్రువపత్రము జారీ చేయబడవలెను.

(2) స్వాధీన ధ్రువపత్రము జారీ చేయబడిన వ్యక్తి తన స్వాధీనమును క్రమబద్ధము చేసుకొనుటకు హక్కు కలిగి ఉండవలెను.

(3) అట్టి ప్రతి వ్యక్తి, విహితపరచబడునట్టి రీతిలో ప్రాధికారికి తన స్వాధీనమును క్రమబద్ధీకరణ కొరకు ఒక దరఖాస్తు చేసుకొనవలెను.

## అధ్యాయము - 3

## స్వాధీనము మరియు పైకపు మొత్తము నిర్ధారణను క్రమబద్ధీకరణ కొరకైన దరఖాస్తు ప్రక్రియ

దరఖాస్తును దాఖలుచేయు ప్రక్రియ.

4. దస్తావేజులతో పాటు దరఖాస్తు చేయు ప్రక్రియ, సరి నిరూపణ, పరిశీలన మరియు దరఖాస్తుల పరిష్కారము మరియు పైకపు మొత్తము చెల్లింపు విహితపరచబడునట్టి విధముగా ఉండవలెను.

క్రమబద్ధీకరణ యొక్క రేటు స్థిరీకరణ.

5. (1) జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గాను, జాయింటు కలెక్టరు సభ్యుడుగాను మరియు శ్రీసింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము కార్యనిర్వాహక అధికారి సభ్య సమావేశకర్తగాను కలిగిన కమిటీ యొక్క సిఫారసులను పరిశీలనలోనికి తీసుకుంటూ స్వాధీన క్రమబద్ధీకరణ నిమిత్తము ఆక్రమణదారుల నుండి వసూలు చేయదగు రేట్లను ప్రభుత్వం అధిసూచించవలెను.

(2) ప్రభుత్వము సరిసమానమైన విస్తీర్ణము గల భూమిని దేవస్థానమునకు నష్టపరిహారముగా బదిలీ ద్వారా చెల్లిస్తుంది.

## అధ్యాయము - 4
## అపీళ్లు మరియు పునరీక్షణ అర్జీల దాఖలు

6.(1) తన స్వాధీనమును క్లెయిము చేసినందున, కమిటీ తీసికొనిన నిర్ణయమువలన వ్యధితుడైన ప్రతి దరఖాస్తుదారు, కమిటీ అపీలు యొక్క నిర్ణయపు తేదీ నుండి 60 దినముల లోపల అపిలేటు ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును. అయినప్పటికిని, అపీలుదారు అపీలును దాఖలు చేయనందుకు గల కారణములతో సదరు ప్రాధికారి సంతృప్తి చెందిన యెడల, ఏర్పడిన ఏదేని ఆలశ్యమును అపిలేటు ప్రాధికారి క్షమించవచ్చును. అపీళ్లు.

(2) అపిలేటు ప్రాధికారి, విన్నవించుకొనుటకు అపీలుదారుకు సబబైన అవకాశమును ఇచ్చిన తరువాత, దానిని అపీలు చేయబడిన తేదీ నుండి 90 దినముల కాలావధి లోపల యోగ్యతపై ఆధారపడి సదరు అపీలును పరిష్కరించవలెను.

## అధ్యాయము - 5
## వివిధ విషయములు

7. ఈ చట్టములో ఇతర విధముగా అభివ్యక్తముగా నిబంధించబడిననే తప్ప, ఈ చట్టపు నిబంధనలు మరియు దాని యొక్క ఏదేని ఉత్తరువులు మరియు అందు చేయబడిన నియమములు, ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనములో లేదా అట్టి శాసనము యొక్క ప్రభావమును కలిగిన ఏదేని పత్రము అసంగతముగా ఏమిఉన్నప్పటికిని అమలు కలిగి ఉండవలెను. ఇతర శాసనములను చట్టము అధిగమించుట.

8. చట్టము లేదా అందు జారీ చేయబడిన నియమములు లేదా ఉత్తరువులు అనుసరణ వలన లేదా చేసిన లేదా చేయబడినట్లు తాత్పర్యతమగు ఏదేని చర్యకు ఎవరేని ప్రాధికారి, కమిటీ లేదా అధికారి లేదా వ్యక్తిపై ఏ న్యాయస్థానములోను ఎట్టి దావా, అభియోగము లేదా శాసనిక చర్యలు ఉండవు. శాసనిక ప్రొసీడింగులకు అడ్డంకి.

9. ఈ చట్టము లేదా అందు చేయబడిన ఏదేని నియమము లేదా ఉత్తరువును అనుసరణలో సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వము లేదా ఎవరేని వ్యక్తిపై ఎట్టి దావా అభియోగము లేదా ఇతర శాసనిక చర్యలు ఉండవు. సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

10. ఎవరేని వ్యక్తి, తప్పుడు సమాచారమును లేదా నిజముకాదని విశ్వసించుటకు కారణమున్న సమాచారమును అందజేసినయెడల, భారత శిక్షాస్మృతి, 1860 యొక్క 177వ పరిచ్ఛేదపు నిబంధనలను అనుసరించి అభియోగము జరుపబడవలెను. తప్పుడు సమాచారము అందజేసినందుకు శిక్ష.

చిక్కులను తొలగించుటకు అధికారము.

11. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినపుడు, అట్టి చిక్కును తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఆవశ్యకమని ప్రభుత్వము భావించినపుడు, సదరు నిబంధనలకు సంగతముగా లేనట్టి ఉత్తరువులను చేయవచ్చును.

నియమములు చేయుటకు అధికారము.

12. (1) ఈ చట్టపు ప్రయోజనమును నెరవేర్చు నిమిత్తము ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అపుడు రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో, ఆ అధివేశనములోను, అది అధివేశనములో లేనిచో అవ్యవహితానంతర అధివేశనములోనూ దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని, దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల రాష్ట్ర శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దుచేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడు తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగిఉండును లేక సందర్భానుసారముగ రద్దగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు - కారణాలు

విశాఖపట్టణం జిల్లాలోని విశాఖపట్నం (గ్రామీణ)/చినగధిలి మండల పరిధిలో (i) అడవివరం మరియు (ii) వెంకటాపురం, పెందుర్తి మండల పరిధిలో (iii) వేపగుంట (iv) పురుషోత్తపురం మరియు (v) చీమలపల్లి గ్రామాలను "పంచగ్రామాలు"గా భావించడం జరిగింది. అసలు ఈ 5 గ్రామాలు 'పూర్తి ఇనాం' గ్రామాలుగా ఉన్నాయి. వీటిని విజయనగరం ఎస్టేట్ మహారాజులు "శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామిదేవస్థానం"కు దానం చేసి దేవాలయానికి 11,282 ఎకరాల 26 సెంట్ల భూసంపదను సమకూర్చారు. ఇనాం రద్దు చట్టం, 1956ను తీసుకువచ్చిన తరువాత సదరు చట్టంలోని నిబంధనల ప్రకారం పైనపేర్కొన్నట్టి 5 పూర్తి ఇనాం గ్రామాలను రైత్వారీ గ్రామాలుగా మార్పిడి చేయడానికి చర్యలను తీసుకోవడం జరిగింది.

ఐదు దశాబ్దాలకు పైగా పెండింగులో ఉన్నట్టి సింహాచలం దేవస్థానం భూముల పరిష్కార విచారణలు మరియు ఇనాం విచారణలు పెండింగు సమయంలో అనధికార స్వాధీనం మరియు అనుభవంలో ఉన్నట్టి అనేకమంది ప్రజలు మరియు ఇనాం రద్దు చట్టంలోని 8వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద వారి స్వాధీనానికి రక్షణ కల్పించబడిన వారు కొన్ని వ్యవసాయ భూములను వ్యవసాయేతర ఉపయోగానికి మార్పిడి చేసి లేఅవుట్లు మొదలగునవి చేయడానికై వాటిని మూడవ పార్టీలకు అమ్మివేశారు. అనేక మంది ప్రజలు ఆ దేవస్థానం భూములలో పక్కా ఇళ్ళను నిర్మించుకొన్నారు. తదుపరి, 1999లోని 4వ రిజిస్ట్రీకరణ చట్టమును సవరించుట ద్వారా 22(ఏ) పరిచ్ఛేదమును ప్రవేశపెట్టబడినట్టి సమయము వరకు దేవస్థానం భూములలో మూడవ పార్టీల రిజిస్ట్రేషనుపై ఎట్టి ఆంక్ష విధించబడలేదు. అంతే కాకుండా, ఇనాం పరిష్కారం పూర్తయ్యే వరకు మరియు దేవాలయ హక్కులు ఖాయపరచబడువరకు గల సమయంలో అట్టి నిర్మాణ సంబంధ అతిక్రమణలను ప్రతివాద దేవస్థానం నిలువరించలేక పోయింది.

భూ సంస్కరణలు అంటే ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఇనాముల రద్దు మరియు రైత్వారీలోనికి మార్పిడి చట్టం, 1956 అమలులోనికి వచ్చిన తరువాత 9069 ఎకరాల 22 సెంట్ల మేరకు సదరు దేవస్థానమునకు రైత్వారీ పట్టాలను మంజూరు చేయడమైనది. మరియు ఈ భూమి దేవస్థానము యొక్క సంపూర్ణ హక్కు భుక్తాలున్న ఆస్తి. రైత్వారీ పట్టాలను జారీ చేయుటకు ముందు 420.00 ఎకరాల మేరకు అతిక్రమణలు ఉండేవి. అనేక దశాబ్దాలకు విస్తరిస్తూ చాలా కాలంగా సింహాచలం భూముల అతిక్రమణ జరుగుతున్నది.

తదుపరి, ప్రభుత్వం, అతిక్రమణలకు కళ్ళెంవేసే ఉద్దేశంతోను మరియు దేవాలయానికి చట్టబద్ధమైన ఆదాయాన్ని కూడా సమకూర్చడంతో పాటు దేవాలయ భూములను పరిరక్షించడానికై క్రమబద్ధీకరణ కొరకు ఒక కొత్త పథకంతో రమ్మని దేవదాయ శాఖకు సూచించింది.

వేలకొలది నివాసితుల మరియు 5 గ్రామాలలోని ఇంకా ఎక్కువ వేల మంది దురవస్థను పరిశీలనలోనికి తీసుకొనే ప్రక్రియ అవసరం ఉన్నందున ఒక కొత్త బిల్లును శాసనమండలిలో ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడం జరిగింది.

అందుచేత పై ఐదు గ్రామాలలో గృహాల నిర్మాణాన్ని క్రమబద్ధీకరించుటకై చాలా కాలంగా పెండింగులో ఉన్న ఈ వివాదాంశాన్ని పరిష్కరించడానికై ఒక చట్టాన్ని తీసుకురావడం అనేది ప్రభుత్వానికి అనివార్యమైంది. సింహాచలం వరాహలక్ష్మీ నరసింహ దేవస్థానానికి చెందిన దేవదాయ సంపదతో రాజీపడకుండా ప్రజల వ్యధలను నివారించుట, మరియు వివిధ చట్టాలు మరియు గౌరవ న్యాయస్థానాల ఆదేశముల ప్రకారం ఒక అంగీకార యోగ్యమైన మార్గాన్ని కనుగొనుట అనేది ఈ చట్టమును తీసుకురావడంలో గల ఉద్దేశము.

పై నిర్ణయాలను అమలుచేయుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3),3,4,5,11మరియు12 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాలకు సంబంధించినవి.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ శ్రీ సింహాచలం వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము పంచగ్రామాలు (ఇండ్లు మరియు ఇంటి స్థలముల స్వాధీనమును క్రమబద్ధము చేయు) బిల్లు, 2019 ను రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కె.ఇ. కృష్ణమూర్తి**
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.